జాతీయ వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ శరణ్య యాదవ్




2

www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 12 ఫిబ్రవరి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

## గంజాయి స్మగ్లర్లపై చట్టపరమైన

# చర్యలు తీసుకోవాలి..




**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతుందని,గంజాయి స్మగ్లర్లు యువతను టార్గెట్ చేసి ప్రతి గ్రామంలో రాత్రి వేళలలో గంజాయిని అమ్ముతున్నారని వారిని పోలీసులు కఠినంగా కట్టడి చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.గంజాయినే వ్యాపారంగా చేసుకున్న కొంతమంది స్మగ్లర్లు మహారాష్ట్ర,ఇతర జిల్లాల నుండి గంజాయి తీసుకువచ్చి జిల్లాలో విచ్చలవిడిగా అమ్ముతున్నారని,వీరు యువతనే టార్గెట్ చేసి గంజాయి అమ్ముతున్నారని,యువత గంజాయి మత్తులోపడి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాంకిడి ఆసిఫాబాద్ తిర్యనీ మండలాలలో విచ్చలవిడిగా ప్రతి గ్రామంలో గంజాయి వ్యాపారం జరుగుతుందని, జిల్లా పోలీసులు గణేశ మహిళల పట్ల కఠిన చర్యలు తీసుకొని యువతను కాపాడాలని వారు కోరారు.గంజాయి సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,పిడి యాక్టు లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్,గొడిసెల కార్తీక్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులో ఉన్న భూమి..

# అక్రమ రిజిస్ట్రేషన్

### రియల్టర్లకు అప్పగించే పనిలో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్)**

పట్టాదారుల నుండి భూమిని సుమారు 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న వ్యక్తికి కాదని మరో వ్యక్తి కొనుగోలు చేసి అక్రమ పట్టాలు చేసి చేసుకున్నాడు. ఈ భూమిపై గత 25 సంవత్సరాలుగా న్యాయపోరాటం చేస్తున్న గొర్రె బాబు అనే వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 175 లో పట్టాదారులైన ఎండి షాలోము, అజ్మల్,అఫ్జల్,పరిధ్, బషీర్ నుండి 5 ఎకరాల 17 గుంటల భూమిని 1999 సంవత్సరంలో కొనుగోలు కొను గోలు చేశాడు. అప్పటినుండి ఈ భూమిలో కొంత భాగంలో మామిడి తోట వేసుకున్నాడు. మిగతా భూమిలో కొంత వ్యవసాయం చేసుకుంటూ ఉన్నాడు. 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్వో ఆర్ పట్టా కొరకు భీమదేవ రపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్టు చెబుతున్నాడు. ఇదే భూమిని స్థానికంగా ఉన్న రాచకొండ రాజు అనే వ్యక్తి పట్టాదారుల వద్ద నుండి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తను కొన్న భూమి తనకు కాకుండా వేరే వారికి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని అప్పుడున్న కలెక్టర్, ఆర్డిఓలకు దరఖాస్తు చేయగా వారు మ్యుటేషన్ ఆ వి ం చి పట్టా పాస్ బుక్ ఇవ్వకుండా నిలిపివేశారు. ఇదే భూమి తనకు పట్టా చేయాలని కోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తున్నామని అన్నారు. కోర్టులో కేసు నడుస్తుండగానే కోర్టు నుండి గాని పై అధికారుల నుండి గాని ఏ రకమైన ఆదేశాలు లేకుండా 2021లో తహాశీల్దారుగా ఉన్న పొలం ఉమారాణి రాచకొండ రాజుకు పట్టా పాసు బుక్కు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ వెంటనే రాచకొండ రాజు ఈ భూమిని మరో ఇద్దరికి రిజిస్ట్రేషన్ చేశారని బాదితుడు తన గోడును వెళ్ళబోతున్నాడు. గత 25 సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని ఇదే భూమి విషయంలో హనుమకొండ కోర్టులో మరో కేసు వేసి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారంటూ తనను మోకపై నుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు అని బాధితులు వాపోతున్నాడు. స్థానిక టిఆర్ఎస్ నాయకుడు అండదండతోనే ఈ భూ అక్రమ బదలాయింపులు జరుగుతున్నాయని ఈ భూమిని రియాల్టర్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని గొర్రె బాబు ఆరోపిస్తున్నాడు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి తమకు న్యాయం చేయాలని గొర్రె బాబు వేడుకుంటున్నాడు.

# యువత స్వశక్తితో ఎదగాలి

### మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూ స్వశక్తి తో స్వయం ఉపాధి లో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని 13 వా వార్డు లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన టీ కింగ్స్ ను మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా టీ కింగ్స్ యజమాని ఎడవెల్లి స్వామి ఘనంగా సన్మానించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి తో రాణించాలని అందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బూ రాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసెనా రెడ్డి,కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,నాయకులు సందగల్ల సతీష్ గౌడ్, రాచకొండ భార్గవ్ ,బక్క శ్రీనాథ్ ,గుండు మల్లయ్య, బొబ్బిల్ల మురళి, గౌస్ పాషా,ఆవుల ఎసు, ఊదరి నర్సింహ,రవి, శ్యాం,తిగుల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### వాసవి కన్యకా పరమేశ్వరి

## ఆలయంలో ప్రత్యేకపూజలు

### పట్టువస్త్రాలు సమర్పించిన వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** వాసవి మాత ఆత్మర్పణం దినోత్సవం సందర్భంగా వినుకొండ పట్టణంలోని వాసవి మాత దేవాలయం లో వాసవి క్లబ్ వనిత క్లబ్ జమ్మికుంట ఆధ్వర్యంలో వాసవి మాత కు పట్టు వస్త్రాలు అమ్మవారికి 51 రకాల మంగళ హారతులు పసుపు కుంకుమ గాజుల తో పూజలు అభిషేకాలు చేయడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వైశ్య కుటుంబానికి వాసవి పెన్షన్ వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ అందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు కోశాధికారి కృష్ణమూర్తి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ సెక్రెటరీ యంసాని భాగ్యలక్ష్మి కోశాధికారి రేవతి పూర్వపు అధ్యక్షులు గర్రెపల్లి అరుణాదేవి వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతికి సీఐ రాఘవేంద్రకు ఆహ్వానం

**మహేశ్వరం, ఫిబ్రవరి 11 ( నినాదం న్యూస్)** సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఫలక్ నుమా సీఐ రాఘవేంద్ర అన్నారు. ఆదివారం బంజారా ఆరాధ దైవం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతికి సందర్భంగా రవీందర్ నాయక్ నగర్ కాలనీ పెద్దలు, బంజారా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ రాఘవేంద్ర కు నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేస్తూ రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంటెస్టెడ్ కార్పొరేటర్ గిరిధర్ నాయక్ మాట్లాడుతూ .. సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి ఆరాధ దైవం బంజారా జాతి ప్రజల జీవితాల్లో ఎన్నో రకాల చైతన్యం కల్పించిన సేవాలాల్ మహారాజ్ ప్రస్తుత బంజారా ఐక్యం కావడానికి సేవాలాల్ మహారాజ్ వారూ వేసిన పూల బాటలో అందరూ నడవాలని ఉద్దేశంతో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భోగ్ బండార్, సాంస్కృతిక కార్యక్రమలు ,అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయగలనని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ శరణ్య యాదవ్




**రామగిరి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో ఇటీవల జరిగిన బహుజన సాహిత్య అకాడెమీ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ -2024 కార్యక్రమంలో వైద్య రంగంలో ఉంటూ సేవ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ప్రకృతి వైద్య నిపుణురాలు ,లైన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ కు జాతీయ వైద్య రత్న అవార్డును తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అందజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథి ఉద్యమ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్ళాలని, ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాల అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బాదే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు హర్షణీయం

- ఏళ్లు గడచినా పట్టించుకోని గత పాలకులు
- కాంగ్రెస్ లంబాడ నాయకుడు విజయ్‌నాయక్



**డోర్నకల్ ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** ఎన్నో ఏళ్లుగా తమ ఆరాధ్య దైవం, బంజారుల జాగృతానికి, వారిహక్కుల సాధనకు పోరాటం చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరినా గత పాలకులు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవ, రాష్ట్ర వ్యాప్త కాంగ్రెస్ బంజార నాయకుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 15వ తేదీన సేవాలల్ జయంతిని అధికారికంగా గుర్తించటం హర్షనీయమని డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల నాయకుడు విజయ్ నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతి నిర్వహణపై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహం ఎదుట మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ల చిత్ర పటాలకు బంజార నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ బంజార నాయకుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టు బంజారులం ఎన్నో ఏళ్ల తరబడి వినతి పత్రాలు పట్టుకుని తిరిగినా తమ జాతి దైవమైన సేవలాల్ మహారాజ్ ను గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 15వ తేదీన ఐచ్చిక సెలవు దినంగా ప్రకటించి సేవాలల్ మహారాజ్ జయంతి నిర్వహించటం హర్షనీయమన్నారు. సంత్ సేవాలాల్ లంబాడీల హక్కుల సాధనకు పోరాడిన యోధుడని, నిజాం కాలంలో అణచివేతకు, వెనుకబాటు తనానికి గురైన తమ జాతిని వెలుగులోకి తెచ్చి వారికి స్వాతంత్రం ఇప్పించిన గొప్ప దార్శనికుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. తమ జాతి బాగు కోసం అహర్నిషలు పాటు పడిని సేవాలాల్ తమ దైవం జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు చొరవ చూపిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జయంతి రోజున బంజార భవన్ లో సేవాలాల్ విగ్రహ ఏర్పాటు, ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామనటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరిపెడ మండల లంబాడ నాయకులు దస్రు నాయక్, అజ్మీర శ్రీను నాయక్, నెహ్రు నాయక్, శీను నాయక్, విజయ్ నాయక్, నరేష్ నాయక్, మహేష్ నాయక్, సురేష్ నాయక్, పాపులాల్ నాయక్, రవీందర్ నాయక్, వీరన్న నాయక్, ప్రసాద్ నాయక్, వెంకన్న నాయక్, రమేష్ నాయక్, గణేష్ నాయక్, జితేందర్, జిల్లా మైనార్టీ నాయకుడు అప్సర్, బోర గంగయ్య, కాంగ్రెస్ వీరారం నాయకుడు బుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది

- గుంజపడుగు హరిప్రసాద్ యునైటెడ్ పూలే ఫోరం రాష్ట్ర నాయకులు

**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్ )** కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరు మీద బిసిలకు అమలు కానీ అబద్ధపు హామీ ఇచ్చి మోసపూరితంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్ లో మాత్రం మొండి చెయ్యి చూపించింది. బిసిలకు కొండంత ఆశలు చూపించి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బడ్జెట్ లో చూస్తే ఇందులో గోరంత కూడ బిసిల సంక్షేమం కోసం కేటాయింపు లేదని తేలింది.ఇది కేవలం అంకెలు మార్చి, ఆంక్షలు పెట్టీ బిసిల బతుకులు రొడ్డన పడేసే విధంగా నిన్న వారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉంది.కల్లిబొల్లి మాటలు చెప్పి బీసీలను ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మోసం చేశాడని యునైటెడ్ పూలే ఫోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఇప్పటికైనా ప్రజలు ముఖ్యంగా బిసి నాయకులు బిసి కుల సంఘాలు, బిసి మేధావులు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని గ్రహించి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిదా బుద్ధి చెప్పాలని వారు కోరారు.ఈ ప్రభుత్వం బడ్జెట్ బిసి సమాజానికి తీవ్రంగా అన్యాయం చేయడం దారుణమని వారు అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి అప్పుడు ప్రేమ లేదు, ఇప్పుడు కూడ లేదని ఇకముందు కూడ ఉండదని యునైటెడ్ పూలే ఫోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీ వాసవీమాత జయంతి వేడుకలు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 11 ( నినాదం న్యూస్):** శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా మిర్యాలగూడ బంగారుగడ్డ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశేష పూజలు ,గో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అమ్మవారి పారాయణం, విశేషమైన వివిధ రకాల మంగళహారతులు,చీర, పసుపు ,కుంకుమ ,గాజులు పండ్లు సమర్పించారు . అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ తో బాటు 102 మంది ముత్తైదువులకు జాకెట్ ముక్కలు,పసుపు కుంకుమ, పండు, తాంబూలాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ జిల్లా ప్రో సిల్వర్ లికేసీజీఫ్ రాయపూడి భవాని , మిర్యాలగూడ పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, రీజియన్ 8 రీజియన్ చైర్ పర్సన్ కేసీజీఫ్ వీరవెల్లి పద్మావతి , జోన్ చైర్ పర్సన్ కేసీజీఫ్ కొప్పురావూరి రమాదేవి , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కేసీజీఫ్ తిరునగరు పద్మావతి.కేసీజీఫ్ గుంటూరు అనిత , రిసీ కేసీజీఫ్ బోనగిరి లావణ్య వనిత క్లబ్ ప్రెసిడెంట్ కేసీజీఫ్ కొండూరు ఇందిరా , సెక్రటరీ కేసీజీఫ్ తల్లం పుష్పావతి , వనిత కుసుమాంబ ప్రెసిడెంట్ కేసీజీఫ్ గుండా లక్ష్మి , సెక్రటరీ




కేసీజీఫ్ వీరవెల్లి శ్రీదేవి , ట్రెజరర్ కేసీజీఫ్ జయిని సుస్మిత లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలు రాయపూడి భవాని ఉమా శేఖర్, తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ లు సహకరించారని మిర్యాలగూడ వాసవి క్లబ్ వనిత,వనిత కుసుమాంబ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

# ఓటు హక్కును ఎందుకు తొలిగించారు అని ప్రశ్నించినందుకు..!

## మహిళపై దురుసుగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** యశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ ఎమ్మార్వో ఆఫీస్ లో జరిగిన సంఘటన నువ్వు ఎవరితో చెప్పుకున్నా నాకేం కాదంటు దురుసు పదజాలంతో సమాధానం గతంలో కూడా ఇలాంటి వార్తలు వచ్చాయి కాని వెలుగులోకి రానందున పట్టించుకోని అధికారులు..? తన ఓటు హక్కు తొలగించినందుకు విషయం తెలుసుకోవడానికి మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లినందుకు నువ్వు చెప్తే నీ భర్త మరణ ధ్రువీకరణ పత్రం కూడా ఇస్తానని తాసిల్దార్ కార్యాలయంలో ఆపరేటర్ దురుసుగా సమాధానం ఇచ్చాడని





బాధితురాలు రాగం విజయ శనివారం పాత్రికేయుల ముందు తన ఆవేదనను వెళ్లగొచ్చుకుంది ఆమె మాట్లాడుతూ అకారణంగా తన ఓటు హక్కును తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తొలగించారని, విషయం తెలుసుకోవడానికి వెళ్లిన తనపై దురుసుగా ప్రవర్తించారని ఆరోపించింది. పల్గుల గ్రామానికి చెందిన శ్రీ రాగం విజయ తన భర్తతో ఏర్పడ్డ మనస్పర్ధలతో గత కొంతకాలంగా తల్లిదండ్రులతో ఎల్కేశ్వరం గ్రామంలో ఉంటున్నట్లు ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో తన భర్త చెప్పిన బిఆరెస్ పార్టీకి ఓటు వేయలేదని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశానని దానితో భర్త ఫిర్యాదు మేరకు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఓటర్ జాబితా నుండి తన ఓటు హక్కును తొలగించారని తెలిపింది. విషయం తెలవడంతో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తన ఓటు హక్కును ఎలా తొలగిస్తారని ప్రశ్నించడంతో కార్యాలయానికి సంబంధించిన, కంప్యూటర్ ఆపరేటర్ చెన్నూరి సాయి కిషోర్ తనను మహిళ అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి ఎక్కడ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని నీ భర్త చనిపోయాడని దరఖాస్తు పెట్టుకుంటే అది కూడా ఇస్తామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. ఎవరో చెప్పినంత మాత్రాన ఓటు హక్కును తొలగిస్తారా అని ప్రశ్నిస్తూ తన ఓటు హక్కును తొలగించడమే గాక తనపై దురుసుగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ సాయి లపై జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.....

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదే

## ఉద్యోగులు ఐక్యంగా ఉంటే సమస్యలు పరిష్కరించుకోవచ్చు
## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

**జగిత్యాల, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని యువత, కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతోజాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2006 లో కేంద్రంలో ప్రధాని మన్మోహన్ సింగ్ సారధ్యంలో గల యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ కృషితో తీసుకురావడం జరిగిందని, ఆ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని జగిత్యాల మున్సిపల్ మాజీ  చైర్పర్సన్ మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షత న జరుగగా ముఖ్య అతిథిగా విజయలక్ష్మి హాజరై మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లను గత బి ఆర్ ఎస్ 2019లో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7651 మందిని 29 నెలలపాటు పక్కన బెట్టడం భాధకారమైనప్పటికి అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో మాట్లాడి ప్రత్యేక చొరవతో తీసుకోవడం మూలంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు తిరిగి విధుల్లోకి తీసుకోవడం సంతోషకరమన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మట్టి రోడ్లు, రోడ్డు ఇరువైపుల చెట్లు పెరిగి పల్లెలు పచ్చదనాన్ని పరుచుకున్నాయని దీనికి కారణం ఫీల్డ్ అసిస్టెంట్లని విజయలక్ష్మి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అని ముద్రవేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు పెస్కెల్ ఇవ్వకుండా,ఉద్యోగ భద్రత కల్పించకుండా



ఇబ్బందులకు గురిచేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన కేసీఆర్ అది చేయకుండా డిమాండ్ల సాధనకోసం ఉద్యమం చేసే ధర్నా చౌక్ ను ఎత్తివేసి అన్నివర్గాల సంఘాల, ఉద్యోగుల ఉసురు పోసుకున్నారని విమర్శించారు.పట్టణాల్లో పనిచేస్తున్న ఆర్పీలకు 4వేల వేతనం ఉండగా విషయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలువగా అప్పటి ప్రభుత్వం 8వేలకు పెంచగా కానీ జీవన్ రెడ్డి వాటికి అంగీకరించొద్దని చెప్పి10 వేలు చేయించారని చెప్పారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు  కుడా  జీవన్ రెడ్డి పరిష్కరిస్తారని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సహకారం అందించాలని సూచించారు. హరితహారంలో జగిత్యాల మున్సిపాలిటీ కి హరితమిత్ర అవార్డు వచ్చిందని పట్టణంలో పనిచేసిన సిబ్బంది కారణమని, గ్రామాల్లో హరితహారం మొక్కలకు నీరు పోయి రక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి మారువలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే జిఎస్టీ ఎత్తివేస్తారని విజయలక్ష్మి తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కిషన్ రెడ్డి, ఫీల్డ్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ముదిగొండ శ్యామలయ్య, రాష్ట్ర అధ్యక్షులు గజాభిమకారి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధమ్మని లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్,రాష్ట్ర కార్యదర్శి సామెంధర్, కరీంనగర్, పెద్దపల్లి,హన్మకొండ జిల్లాల అధ్యక్షులు యాదగిరి, వేల్పుల మల్లన్న, మహేందర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజగౌడ్, కోశాధికారి కాసం సంతోష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఇరుగురాళ్ల లక్ష్మీ, లక్ష్మణ్, ప్రకాష్ , వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

### అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు
## ఎగిత అశోక్, అంబాల ప్రభు ఎంపిక




**జమ్మికుంట ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** ఈనెల 8 నుండి 11 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5 వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన మాస్టర్స్ క్రీడా పోటీలలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఎగిత అశోక్ 45o వయస్సు విభాగంలో పాల్గొని హైమర్ త్రో లో మొదటి స్థానంలో బంగారు పతకం, జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు)45o వయస్సు విభాగంలో పాల్గొని హైమర్ త్రో లో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాలను ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ సెక్రెటరీ రామ్ పాల్ శర్మ, తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, సెక్రెటరీ ప్రభు కుమార్ ల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు.అదే విధంగా తైవాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మాస్టర్స్ క్రీడా పోటీలకు ఎంపికైన అంబాల ప్రభు,ఎగిత అశోక్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీరి ఎంపిక పట్ల ప్రజాప్రతినిధులు అధికారులు కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్రావు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11:(నినాదం న్యూస్ )** మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి నూతన ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యువనేత నల్లమోతు సిద్దార్థ, పాక్స్ చైర్మన్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్లు సజ్జల శ్రీనివాస్ రెడ్డి, బారెడ్డి అశోక్ రెడ్డి, తుమ్మల ఫణికుమార్, గ్రామ శాఖ అద్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మచ్చ భరత్, చిన్న లింగయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

## రాముని చెరువు అభివృద్ధి పనులు పూర్తి చేయించాలని వినతి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రాముని చెరువు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు కు రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లా కేంద్రంలోని రాముని చెరువును 3.5కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి,సుందరీకరణ పనులు గత 3నెలలుగా అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే కు వివరించినట్లు తెలిపారు.చెరువులో పేరుకుపోయిన దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్న మట్టిని వెంటనే పూడిక తీయాలని,హైటెక్ సిటి,జాఫర్ నగర్ నుండి వస్తున్న మురుగునీటిని చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలని,హైటెక్ సిటీ వైపు ఉన్న చెరువు కట్టను కూడా అభివృద్ధి చేయాలని,కట్టపైన పోచమ్మ గుడి మూల మలుపు వద్ద మరో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని,వాకర్స్ సౌకర్యార్థం కట్ట పైన ఒక రీడింగ్ రూం ను కట్టించాలని,అదేవిధంగా కట్టపైన మరుగుదొడ్లు ఏర్పాటు చేసి,మంచినీటి సౌకర్యం కల్పించి,చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరినట్లు వారు తెలిపారు.చిల్డ్రన్స్ పార్కులో యోగ,మెడిటేషన్, ధ్యానం చేసుకోవడానికి ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని వారు కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాముని చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,జాయింట్ సెక్రెటరీలు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజా విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆద్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** అమ్మఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్టు,టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో రాజ విద్యానికేతన్(2001-2002)10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ సోల్లేటి రాజారెడ్డి జ్ఞాపకార్థం పూర్వవిద్యార్థుల సహకారంతో యాచకులు,నిరుపేదలు,కూలీలు,బాటసారులైన సుమారు 200మందికి ఈ అన్నదానం చేసినట్లు అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్టు వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు కె.విజయ్,కొట్టె రమేష్,బంగారి నాగరాజు, షాహిద్ అలి,సోల్లేటి సందేష్ రెడ్డి అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నారయణ,మేదరి రవి,సిద్దమల్ల రఘు,చెందుపట్ల లింగమూర్తి,ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్క రామస్వామి

**గోదావరిఖని ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్ ):** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని కర్పూరి టాకుర్ ప్రాంగణంలో అల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో బిసి బడి పొలిటికల్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.బిసి లకు చట్ట సభల్లో జరుగుతున్న రిజర్వేషన్ల విషయం లో బిసి ఉద్యోగులస్తులకు గాని,విద్యార్థులకు గాని జరుగుతున్న అన్యాయం పై మలిదశ పోరాటం చేయుటకు ఉస్మానియా విద్యార్థులు మరియు ఇతర జిల్లాల నుండి వచ్చిన ప్రముఖులు ఇతర గ్రామాల నుంచి వచ్చిన బీసీలు హాజరైనారు .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐ ఎస్ ఆఫీసర్ డి.చిరంజీవులు కోరుట్ల ఎమ్మార్వో, బిసి ఉద్యోగుస్తుల సంఘం ఇట్యాల వేంకట కిషన్ ,ఆల్ బిసి ఉద్యోగస్తుల కన్వీనర్ సుంకర్ రమేష్, అనగారిన బిసి వర్గాలను చైతన్యం చేసే విధంగా రచనలు చేసే రచయిత



సింగిశెట్టి శ్రీనివాస్ గారు, మరియు ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చామ కూర రాజు, ఆల్ ఇండియా పీపుల్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కెవి గౌడ్, ఇతర ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ అందరు పాల్గొని బిసి లకు జరుగుతున్న అన్యాయం పై స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా చట్ట సభల్లో బిసి లకు రిజర్వేషన్ లేకపోవడం పై యూనివర్సిటీ లో ఇప్పటికి కూడా ప్రొఫెసర్స్,అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఉద్యోగాల నియామకంలో బిసిలకు తగిన ప్రతినిధ్యం తగ్గడం మరియు ఐ ఎ ఎస్, ఐపిఎస్ ఇతర ఇతర నియమకాల్లో బిసి ల ప్రతినిధ్యం తగ్గుదల పై బిసి లను చైతన్యం చేయుటకు ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ పని చేస్తుంది అని ఇట్టి కార్యక్రమంలో వక్తలు, మేధావులు ప్రసంగించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ సంస్థ కు పెద్దపల్లి జిల్లా కు చెందిన మల్క రామస్వామి ని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నియామక పత్రాన్ని ప్రముఖ బిసి ఉద్యమ రచయిత సింగిశెట్టి శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు చామ కూర రాజు గారు, ప్రధానకార్యదర్శి కెవి గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది...

### వికసిత భారత్ రూపకల్పనే లక్ష్యంగా

# మనమంతా పని చేయాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు
### కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి మనోజ్ సేతీ






**పెద్దపల్లి, ఫిబ్రవరి 11: ( నినాదం న్యూస్)** మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకుం టూ వికసిత భారత్ రూపకల్పనే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు.ఆదివారం పెద్దపల్లిలోని జ్యోతినగర్ లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ సేతీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రజల వద్దకు పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను వివరించి వాటి ఫలాలు అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు.ప్రధాన మంత్రి స్వానిధి,ముద్రా రుణాలు, ఉజ్వల్ యోజన,ఆయూష్మాన్ భారత్ మొదలగు పథకాలను సంపూర్ణంగా వినియోగించు కోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకుని అభివృద్ధి చెంది విజయం సాధించిన లబ్ధిదారులు వారి సక్సెస్ స్టోరీలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇతరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దేశంలోని ప్రతి పౌరుడు తమ ఆధార్ కార్డు వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, ఆధార్ కార్డు వివరాలు సరిగ్గా ఉంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ది చేకూరుతుందని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పీఎం స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు, చిన్న వ్యాపారులకు చిన్న మొత్తంలో వడ్డీ లేని రుణాలు, ముద్ర పథకం కింద సెక్యూరిటీ లేకుండా లక్ష నుంచి పది లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ లేని వారికి స్టౌ,రెగ్యులేటర్, సిలిండర్ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.మన రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మన జిల్లాలో 266 గ్రామాలలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మేనేజర్ శివప్రసాద్,రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, తహసిల్దార్ శ్రీనివాస్,వార్డ్ కౌన్సిలర్ పాగాల సోని,సంబంధిత అధికారులు, మెప్మాసిబ్బంది, మహిళలు,ఆశవర్కర్లు,మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారం ఎంపీడీవో, సిరిసిల్లకు బదిలీ

**ధర్మారం ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్.)** రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సీనియర్ ఎంపీడీవో లను జిల్లాల నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ ఆయాయాన్ని ధర్మారం మండలంలో పనిచేస్తున్న భీమా జయశీలను సిరిసిల్లకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీడీవో తెలిపారు. ధర్మారం మండలానికి వచ్చి మూడు సంవత్సరాల 10 నెలలు అయిందని, ఆమె తెలిపారు.

# గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు



**కేసముద్రం ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** మండలంలోని కలువల గ్రామంలో ఉన్న నవ జ్యోతి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్ల గౌడ్ ం రేణుక దంపతుల కుమార్తె రమ్య వివాహానికి పూర్వ విద్యార్థులు రూ. 155000 ఆర్థిక సహాయం అందించారు. చంద గోపి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించి వివాహ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పరిపాటి సురేందర్ రెడ్డి, పెరటి జైపాల్ రెడ్డి, గంట సోమిరెడ్డి, వేముల రాజేష్ గౌడ్, కూన ఓంకార్, ఆకుల మహేష్, ఎర్రం శెట్టి వెంకన్న, సామల దిలీప్, అనుమాండ్ల వినోద, యల్ల శీను, బొబ్బ పవన్, చింతనూరు వెంకన్న, చిలుకూరి రాజు, బేతు విజయ్, ఏదునూరి నవీన్, ఎర్రం శెట్టి మాధవి, గంధం సునీత, గంట మాధవి, చీకటి నవీన్, వేముల రాజు, బోగోజు వేణుగోపాల్, మార్గం విష్ణు, కందిపాటి శిరీష, మూరగుండ్ల వెన్నెల, గంటా మహేందర్ రెడ్డి, బోడకుంట్ల వేణు, గుండు సంధ్య, చీకటి నిర్మల, కందుకూరి స్వరూప, కందుకూరి జితేందర్, పరిపాటి మనోహరి, ఆలకుంట్ల రమేష్, వేముల విష్ణు, సింగని రాజు, పోలేటి దినేష్, పిన్ని రాము, కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, వల్లాల సునీల్ , చీకటి ప్రవీణ్, చీకటి అశోక్, గుండు రాజు, బొగ్గుల కిరణ్, కంకటి సులోచన, ఈసంపల్లి భార్గవి, కొమ్మాల మధు, గంట నవత, కందిపాటి నాగరాజు, ఇసంపల్లి ఉదయ్, ఆలకుంట్ల వీరస్వామి, మండ రాజు, భైరబోయిన మాధవి, పూజారి యాకయ్య తదితరులున్నారు.

# ఎమ్మార్సీ మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

**● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ భిక్షపతి**



**కేసముద్రం ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల రాష్ట్ర భాద్యులు బానోత్ భిక్షపతి ఖమ్మంలో జరుగుతున్న టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహా సభల్లో టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు నాగిరెడ్డిని, అశోక్ కుమార్ లను కలసి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర భాద్యులు మాట్లాడుతూ మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబడటానికి కృషి చేస్తామని, వారి సర్వీస్ ను గుర్తించి రెగ్యులరైజ్ చేయుటకు సీఎం కి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు చుంచు శ్రీశైలం, మండల శాఖ భాద్యులు ఎన్. నర్సింహ రాజు, జి. మోహన కృష్ణ, యూ. ప్రణయ్ కుమార్, వి.నర్సయ్య పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు నిధులు కేటాయించడం హర్షనీయం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 11(నినాదం న్యూస్)** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం హర్షనీయమని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వారు మాట్లాడుతు గత 10సంవత్సరాలుగా ముస్లిం మైనార్టీలకు బడ్జెట్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా తమ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. గతంలో ఏ ప్రభుత్వము కేటాయించనే విధంగా ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో 2లక్షల263 కోట్ల రూపాయలు కేటాయించడం గర్వనీయమని వారు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించే దిశగా కృషి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు శుభాకాంక్షలు తెలిపుతు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముస్లిం మైనార్టీల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజి కో ఆప్షన్ సబ్యులు నిజాముద్దీన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నయీామ్, ఇక్రముద్దున్, నాయకులు ఖాజా పాషా,ఇబ్రహీం,షకీల్,హాజీ, మునీర్,అస్గర్ పాషా,హబీబ్,తాజ్ బాబా,తాజుద్దీన్,సలీం తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్మీ హవల్దర్ పదవి విరమణ



**ఖానాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఖానాపూర్ మండలంలో గల మస్కాపూర్ గ్రామానికి చెందిన భారత ఆర్మీ హవల్దర్ శ్రీ అడ్వాల నగేష్ గారు దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా దేశానికి సేవలందించడం గర్వకారణం అని మే వా అధ్యక్షులు వడ్లూరి మునీందర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మస్కాపూర్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారత ఆర్మీ హవాల్దార్ హోదాలో ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అంబాటి గంగన్న,రిటైర్డ్ పి జి హెచ్ ఎం సి ప్రకాష్, రిటైర్డ్ ఎస్సై నజీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికెన దయానంద్, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, మస్కాపూర్ గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వన్ టౌన్ సీఐ జెసర్ లాల్‌ను కలిసిన ఎస్టీ సెల్ నాయకులు

**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్ )** కరీంనగర్ ఒకటవ టౌన్ సిఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య ప్రేమ్ నాయక్ కరీంనగర్ పట్టణం ఒకటవ టౌన్ సిఐ గా నూతన నియామకమైన జెసర్ లాల్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బుక్య ప్రేమ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుక్య ప్రేమ్ నాయక్ మాట్లాడుతూ,నిత్యం ప్రజా భద్రత కోసం. సస్యా శామాలమైన వాతా వరణానికి పాటుపడే పోలీసు యంత్రంగానికి సహకరిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్య ప్రేమ్ నాయక్ తో పాటు ఆటో కార్మిక నాయకులు భూక్య శంకర్ నాయక్, బంజారా యువకులు పాల్గొన్నారు.


# కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్)** జమ్మికుంట మండలం కేశవపురం గ్రామానికి చెందిన కన్నెవేన ప్రశాంత్(28) అనే యువకుడు గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ అతి భరించలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ప్రశాంత్ తల్లి కన్నెవేన తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఇంట్లోనే పడిపోయి ఉన్నాడని మృతుడి తల్లి వచ్చేసరికి అతడు లేనందున నేను నా సోదరుడు పుష్క శ్రీనివాసు కలిసి వెంటనే స్థానిక విజయసాయి హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం సుమారు ఎనిమిది గంటల కు మృతి చెందాడని మృతుడి తల్లి తెలిపారు. తన కొడుకుకు కదా కొన్ని రోజులుగా కడుపుని రావడం అది తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తెలిపారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాధం

**కేసముద్రం, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్)** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమండ్ల ఎల్ల గౌడ్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు వారితోపాటు పీసీసీ సభ్యులు దశ్రు నాయక్,సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, ఎండి తాజోద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రగుంటపల్లిలో పోచమ్మ బోనాలు

**ధర్మారం ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** మండలంలోని ఎర్ర గుంటపల్లి గ్రామంలో ఆదివారం రోజు పోచమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు సమ్మక్క సారలమా జాతరను దృష్టిలో ఉంచుకొని ఆనవాయితిగా పోచమ్మకు ముందుగా గ్రామస్తులందరూ బోనాలు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మక సారలమ్మ కమిటీ చైర్మన్ దామర పెల్లి మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా డప్పు చప్పులతో మంగళ వాద్యాలతో బైండ్ల వారి నృత్యా లతో ఘనంగా నిర్వహించారు. కమిటీ మాజీ చైర్మన్ ఆవుల లచ్చయ్య దేవి మల్లేశం నూతన కమిటీ వైస్ చైర్మన్ పొడిచెర్ల రాజు వింజకూరి ఎల్లయ్య పోరెడ్డి రామిరెడ్డి చేపూరి రాజయ్య దేవి లచ్చయ్య దేవి శంకరయ్య దూడ తిరుపతి కోల తిరుపతి చిప్ప నరేష్ కొమ్ము మహేష్ చిప్ప రాజు మహిపాల్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దోమల బెడద నుండి కాపాడండి



**అల్వాల్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ వాసులను దోమల బెడద నుండి కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కోరారు. ఇటీవల అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ ప్రశాంత్ నగర్ కు విచ్చేసిన మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ది రమేష్, తమ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ లో గల కొత్తచెరువు చెరువు, చిన్నరాయుని చెరువులో విపరీతమైన గుర్రపు డెక్క ఉన్నందున, దాని వలన దోమల బెడద ఎక్కువగా ఉన్నదన్నారు. దీనివలన అల్వాల్ సర్కిల్లో గల పార్కులలో, ప్రభుత్వ కార్యాలయంలో, ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో, దేవాలయంలో, కమ్యూనిటీ హాలులలో, మరియు, ఇండ్లలో విపరీతంగా దోమలు ఉండడం వలన ప్రజలకు తీవ్రఇబ్బందులు కోరుకుంటూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి దోమల వలన చాలా ప్రమాదకరమైన వ్యాధులు మలేరియా, ఫిలిమియా, డెంగ్యూ వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్పష్టం చేశారు. కావున కొత్త చెరువులో గల గుర్రపు డెక్కను యుద్ధ ప్రాతిపాదిక మీద తీసివేసి ప్రజలను దోమల బెడద కాపాడాలని కోరారు. కొత్తచెరువు, చిన్నరాయుడు చెరువు పక్కనున్న కాలనీలు వీకర్ సెక్షన్, భారతి నగర్, టెంపుల్ అల్వాల్, మచ్చ బొల్లారం, కాలనీవాసులు దోమల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎల్లవేళలా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయము ప్రక్కనగల ట్యాంక్ బండ్, ఎలా నిర్వహించు చున్నారో, అలాగే అల్వాల్లో గల చెరువులను సుందరీకరణ నిర్వహించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.

# జై జవాన్ జై కిసాన్ నిధికి విరాళం





### ● గవర్నర్ తమిళిసైకి అందజేత

**శేరిలింగంపల్లి - నినాదం న్యూస్:** జై జవాన్ జై కిసాన్ మద్దతుగా రాష్ట్ర గవర్నర్ తమిళ సై కు త్రివేణి విద్యా సంస్థల యాజమాన్యం, విద్యార్థులు విరాళం అందించారు.ఆదివారం రాజ్ భవన్ లో త్రివేణి విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీరేంద్ర చౌదరి,వివిధ విద్యా సంస్థల నుంచి విద్యార్థి ప్రతినిధులు గవర్నర్ డాక్టర్ తమిళి సై ని కలిసి 'జై జవాన్ జై కిసాన్'అంటూ సైనికులకు రైతులకు మద్దతుగా నిలవడం కోసం విద్యార్థుల తరఫున, విద్యాసంస్థల తరఫున విరాళాన్ని చెక్ రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై విద్యార్థులు, యాజమాన్యానికి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థలు యాజమాన్యం, విద్యార్థులు వరుసగా మూడోసారి సైనికులకు రైతులకు మద్దతుగా విరాళం అందజేసినందుకు డైరెక్టర్ డాక్టర్ జి వీరేంద్ర చౌదరిని ప్రత్యేకంగా అభినందించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండే సైనికులను,భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ఆహారాన్ని ఇతర పంటలను పండించి నిరంతరం కష్టం చేసే రైతన్నలకు మద్దతు తెలియజేస్తూ త్రివేణి విద్యాసంస్థల యాజమాన్యం మరియు విద్యార్థులు వారి సహాయార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోత్రివేణి పాఠశాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ● సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం 129 డివిజన్లో వెలసిన కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో ఉండేలా అమ్మవారు చల్లని చూపు చూడాలని కోరుకున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శివ ,తిరుపతి రెడ్డి , రాజారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , మరలింగం, పవన్ పాల్గొన్నారు.



# మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని కార్పొరేషన్ కు చెందిన పలువురు పార్టీ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, రవి కాంత్, ప్రవీణ్, దశరథ్, కుమార్ భూపతి,యువ నాయకులు ఆనంద్ రెడ్డి,అజయ్ వర్మ,అదే విధంగా పలు శుభకార్యాలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించిన సీనియర్ నాయకులు,స్థానిక కార్పొరేషన్ ప్రజలు.



# రావినారాయణ రెడ్డి కాలనీ అధ్యక్షుడిగా గోపాల్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజికవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శాతాల గోపాల్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలలో భాగంగా ఆదివారం రావినారాయణ రెడ్డి నగర్ కాలనీ ఎన్నికలు జరిగాయి. కాలనీలో సుమారు 277 ఓట్లు ఉండగా వంద శాతం ఓట్లు పోల్ అయ్యాయి, ఒక ఓటు నోటాకు వేశారు ఓటర్లు. అందులో అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి నిల్చున్న బి.నరసింహకు 136 ఓట్లు రాగా,శాతాల గోపాల్ కు 140 ఓట్లు రావడంతో గోపాల్ కేవలం 4 ఓట్ల ఆదికం సాధించి కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన పై నమ్మకం ఉంచి తనను కాలనీ ప్రెసిడెంట్ గా



ఏనుకున్నారని మడమ తిప్పకుండా, మటాతప్పకుండా కాలనీ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.